


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 38 | శుక్రవారం 15, మే 2026 | పేజీలు : 08 | వెల: 02




2లో

## పర్యాటక రంగంలో భారత్-అమెరికా బంధం
# బలోపేతం

అమరావతి, మే 14 : పర్యాటక రంగంలో భారత్ –

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో
# కీలక పరిణామం

మే 14 : నీట్ 2026 పరీక్షలో పేపర్ లీక్ ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు.. వారిని




2లో

## ఏపీలో విస్తరణకు
# ఉబెర్ రెడీ

## చంద్రబాబు, లోకేష్‌తో సంస్థ సీఈవో భేటీ

2లో

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి
- విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించనున్నట్లు వెల్లడి
- భారత్‌లోని కార్యకలాపాలకు ఏపీని టాలెంట్ హబ్‌గా గుర్తించిన ఉబెర్
- అమరావతి క్వాంటం టెక్నాలజీపై ఆసక్తి.. అధునాతన లాజిస్టిక్స్ కోసం వినియోగం
- టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలపై మంత్రి లోకేష్‌తోనూ విస్తృత చర్చలు





## బ్రిక్స్ విదేశాంగ మంత్రుల
# సమావేశానికి
## హాజరైన ప్రధాని మోదీ..

న్యూఢిల్లీ, మే 14 : దేశ రాజధానిలో జరుగుతున్న బ్రిక్స్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు, పరిశీలక దేశాల ప్రతినిధులను ప్రధాని మోదీ కలిశారు. ఈ సందర్భంగా వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఉన్నత స్థాయి దౌత్య సమావేశంలో పాల్గొంటున్న సభ్య, భాగస్వామ్య దేశాల మంత్రులు, ప్రతినిధులతో ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోలు దిగారు. ఈరోజు (గురువారం) నుంచి మే 15 వరకు బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశాలకు న్యూఢిల్లీ ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రధాని మోదీ రావడానికి ముందు ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన వివిధ దేశాల విదేశాంగ మంత్రులు, ప్రతినిధులు, అలాగే పరిశీలక దేశాల విదేశాంగ మంత్రులు, ప్రతినిధులకు కేంద్ర మంత్రి జైశంకర్ స్వాగతం పలికారు. ఈ సదస్సుకు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి రోనాల్డ్ లామోలా, బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వీరా, ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుగియోనో, ఇథియోపియా మంత్రి గెడియన్ తిమోతేవోస్ హెస్సెబోన్, యూఏఈ విదేశాంగ శాఖ

2లో


## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై పరువు నష్టం దావా
# వేస్తా..
## మంత్రి వార్నింగ్



కర్నూలు, మే 14 : వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై ఏపీ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (గురువారం) కర్నూలు వేదికగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూల్‌లో తమ పోలింగ్ బూత్ ఇన్‌చార్జి సునీల్‌పై హత్యాయత్నం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు బాలు అనే వైసీపీ వ్యక్తిని విచారించారని అన్నారు. దీంతో ఈ అంశాన్ని డ్రామా రూపంలో బైరెడ్డి

మిగతా 2వ పేజీలో..

## ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసు..
# తొలి ఛార్జ్‌షీట్
## దాఖలు చేసిన ఎన్ఐఏ



ఢిల్లీ, మే 14 : ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు ఘటన దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) తొలి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. న్యూఢిల్లీలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో 7,500 పేజీల ఛార్జ్‌షీట్‌ను

2లో

## కేరళం సీఎం వీడీ సతీశన్‌కు రేవంత్‌రెడ్డి
# అభినందనలు



హైదరాబాద్, మే 14 : కేరళం ముఖ్యమంత్రిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు తెలంగాణ సీఎం ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాకు

మిగతా 2లో...



2లో

## పొదుపు సూత్రాలపై ఢిల్లీ సర్కార్ స్పెషల్
# ఫోకస్..

ఢిల్లీ, మే 14 : దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ, ప్రజా రవాణా వినియోగంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పొదుపు సూత్రాల పిలుపు మేరకు ఢిల్లీ ప్రభుత్వం పలు సంస్కరణాత్మక చర్యలను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేఖాగుప్తా ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రభుత్వ ఖర్చులు తగ్గించడం, ఇంధన వినియోగ నియంత్రణ, ప్రజా రవాణా ప్రోత్సాహంపై కేంద్రీకృతమై ఉన్నాయి.



## గనులు, ఎక్సైజ్ శాఖల లక్ష్యాలకు అనుగుణంగా
# పని చేయాలి

అమరావతి, మే 14 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వివిధ శాఖలపై ఈరోజు (గురువారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని వివిధ శాఖలకు సీఎం దిశానిర్దేశం చేశారు. స్టేట్ ఓన్ రెవెన్యూస్ 2024–25

2లో

## ఏపీ పీజీఈసెట్-2026
# ఫలితాలు విడుదల




2లో

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై పరువు నష్టం దావా వేస్తా.. మంత్రి వార్నింగ్

తెరపైకి తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. ఆయనకు మైండ్ లేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఒక జోకర్ అని జగన్‌కు కూడా తెలుసునని ఎద్దేవా చేశారు. తనపై లేని పోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. ఇంతవరకూ తమపై బైరెడ్డిలాగా ఆరోపణలు చేసిన వారు ఎవరు లేరని అన్నారు. ఈ విషయంలో తాను బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఈ పరువు నష్టం దావా కేసును ఆయన ఎలా ఫేస్ చేస్తారో చూస్తానని వార్నింగ్ ఇచ్చారు.

పరిశ్రమల కోసం కష్టపడుతున్నాం..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పరిశ్రమలు, కంపెనీల రాకకోసం తాము ఎంతగా కష్టపడుతున్నామో ప్రజలందరికీ తెలుసునని మంత్రి టీజీ భరత్ చెప్పుకొచ్చారు. ఐటీ కంపెనీలు, పరిశ్రమలు ఏపీకి తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, తాను ఎంతో కష్టపడుతున్నామని వ్యాఖ్యానించారు.

సీబీఎన్ బ్రాండ్ మూలంగానే తాము వీటిని సాధించగలుగుతున్నామని ఉద్ఘాటించారు. తమ మైండ్‌ను డైవర్ట్ చేయడానికి కర్నూలుకు బైరెడ్డి అనే ఓ జోకర్ వచ్చారని ఎద్దేవా చేశారు. ఆయన ఇక్కడకు వచ్చి పిట్టకథలు చెబుతున్నారని సెటైర్లు గుప్పించారు. బైరెడ్డి కర్నూలుకు వచ్చి తనపై లేని పోని ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. ఆయన చేసిన ఆరోపణలపై తాను పశ్చాత్తాపం చెందాల్సి వస్తోందని పేర్కొన్నారు.

జోకర్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి.. మంత్రి ఎద్దేవా..

బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి చేతనైతే కర్నూలు నుంచి 2029 ఎన్నికల్లో వైసీపీ నుంచి టికెట్ తెచ్చుకోవాలని మంత్రి టీజీ భరత్ సవాల్ విసిరారు. ప్రజలు అప్పుడు ఆయనను గెలిపిస్తారో లేదో చూద్దామని అన్నారు. బైరెడ్డి చిన్నవయసులోనే జైలుకెళ్లారని.. హత్యకేసులో కూడా ఉన్నారని ఆరోపించారు. ఓర్వకల్లులో పరిశ్రమల కోసం తాము ఎంతో కష్టపడుతున్నామని చెప్పుకొచ్చారు.

ఆయన వీటి గురించి తెలియకుండా చిల్లరగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియాలో వైరల్ అయితే.. తాను చాలా గొప్పవాడినని బైరెడ్డి అనుకుంటున్నారని విమర్శించారు. అందుకనే ఆయనకు జోకర్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి అని పేరు పెడుతున్నానని ఎద్దేవా చేశారు. తాను సీరియస్‌గా రాజకీయాలు చేస్తే తట్టుకోగలవా అని ప్రశ్నించారు. ఆయనకు నోటికి వచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. కర్నూలు వచ్చి స్టాండప్ కామెడీ షోలా.. బైరెడ్డి షో చేసి వెళ్లిపోయారని మంత్రి టీజీ భరత్ సెటైర్లు గుప్పించారు.

## పొదుపు సూత్రాలపై ఢిల్లీ సర్కార్ స్పెషల్ ఫోకస్..

ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్

ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, ఇంధన వినియోగాన్ని నియంత్రించడం లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం ఉద్యోగులకు వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రేపటి నుంచే అమల్లోకి వస్తుందని సీఎం రేఖా గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వాహనాల సంఖ్య తగ్గి, కాలుష్య నియంత్రణకు తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

సీఎం కాన్వాయ్‌లో వాహనాల సంఖ్య తగ్గింపు

ప్రభుత్వ ఖర్చులు తగ్గించడంలో భాగంగా సీఎం కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను నాలుగుకు పరిమితం చేశారు. ఇందులో రెండు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

'నా భారతదేశం – నా కర్తవ్యం' ఉద్యమం ప్రారంభం

పౌరుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో 'నా భారతదేశం – నా కర్తవ్యం' పేరుతో ప్రత్యేక ఉద్యమాన్ని ఢిల్లీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగనుంది. ఇంధన పొదుపు, ప్రజా రవాణా వినియోగం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యం.

ప్రతి సోమవారం 'మండే మెట్రో'

ప్రభుత్వ ఉద్యోగులు, మంత్రులు, ఉన్నతాధికారులు ప్రతి సోమవారం తప్పనిసరిగా ఢిల్లీ మెట్రోలోనే ప్రయాణించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిని 'మండే మెట్రో' పేరుతో ప్రత్యేక కార్యక్రమంగా అమలు చేయనున్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజారవాణా వినియోగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, ట్రాఫిక్ రద్దీ తగ్గించాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.

నో వెహికిల్ డే నిర్వహణ..

సామాన్య ప్రజలు కూడా వారంలో కనీసం ఒక రోజైనా 'నో వెహికిల్ డే' పాటించాలని ప్రభుత్వం సూచించింది. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, సైకిళ్లు, మెట్రో, బస్సులు వంటి పర్యావరణహిత రవాణా మార్గాలను వినియోగించాలని కోరింది.

కొత్త వాహనాల కొనుగోళ్లపై నియంత్రణ

ప్రభుత్వ శాఖలు వచ్చే ఆరు నెలల వరకు పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయొద్దని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే ఇప్పటికే ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇది ప్రభుత్వ ఖర్చులను తగ్గించడమే కాకుండా, వనరుల సమర్థ వినియోగానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ పెంపు..

ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను 10 శాతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపింది.

విదేశీ పర్యటనల రద్దు..

ప్రభుత్వ వ్యయ నియంత్రణలో భాగంగా వచ్చే ఏడాది వరకు అన్ని విదేశీ అధికారిక పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. అత్యవసర పరిస్థితులు మినహా విదేశీ ప్రయాణాలకు అనుమతి ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

పర్యావరణ పరిరక్షణపై ఫోకస్..

ఢిల్లీ ఇప్పటికే వాయు కాలుష్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్క్ ఫ్రం హోమ్, మెట్రో వినియోగం, నో వెహికిల్ డే వంటి చర్యలతో వాహనాల సంఖ్య తగ్గి కాలుష్యం నియంత్రణలోకి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

## ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసు.. తొలి ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

సమర్పించింది. 2025 నవంబర్ 10వ తేదీ సాయంత్రం డాక్టర్ ఉమర్ ఉన్ నబీ కారు నడుపుకుంటూ వచ్చి ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో 11 మంది మృతిచెందగా.. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ పేలుడు ఘటనపై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ సుదీర్ఘ దర్యాప్తు చేపట్టింది.

జమ్మూకాశ్మీర్, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ సహా ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో కేసును విస్తృతంగా విచారించింది. 588 మంది వాంగ్మూలాలతో పాటు వివిధ రకాల సాక్ష్యాలను సేకరించింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్ఐఏ పలు కీలక అంశాలను వెల్లడించింది. కారు పేలుడులో మృతిచెందిన డాక్టర్ ఉమర్ ఉన్ నబీ సహా 10 మందికి అన్సార్ ఘజ్వత్–ఉల్–హింద్ (AGuH) సంస్థతో సంబంధం ఉందని తెలిపింది. డాక్టర్ నబీతో పాటు ఆమిర్ రషీద్ మీర్, జసీర్ బిలాల్ వానీ, డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ అదీల్ అహ్మద్ రథర్, డాక్టర్ షాహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగే, సోయాబ్, డాక్టర్ బిలాల్ నసీర్ మల్లా, యాసిర్ అహ్మద్ దార్‌లు అన్సార్ ఘజ్వత్–ఉల్–హింద్‌తో సంబంధం కలిగి ఉన్నట్లు పేర్కొంది. ఈ సంస్థ అల్–ఖైదా ఇన్ ది ఇండియన్ సబ్‌కాంటినెంట్ (AQIS) అనుబంధ సంస్థగా ఎన్ఐఏ వెల్లడించింది. అయితే ఏక్యూఐఎస్, దాని అనుబంధ సంస్థలను 2018 జూన్‌లో భారత కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించినట్లు తెలిపింది. వీరంతా భారత ప్రభుత్వాన్ని కూలదోసి షరియా పాలనను అమలు చేయడానికి కుట్రలు పన్నారని పేర్కొంది.

ఇందుకోసం మారణాయుధాలను కూడా సమకూర్చుకున్నట్లు తెలిపింది. నిందితులపై యూఏపీఏ చట్టం–1967, భారతీయ న్యాయ సంహిత–2023, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్–1908, ఆర్మ్స్ యాక్ట్–1959, పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ నివారణ చట్టం–1984 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 11 మందిని అరెస్టు చేసినట్లు, దర్యాప్తులో భాగంగా మరికొందరి పాత్ర కూడా వెలుగులోకి వచ్చినట్లు వెల్లడించింది. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఎన్ఐఏ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది.

## ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ... చంద్రబాబు, లోకేష్‌తో సంస్థ సీఈవో భేటీ

మే 14 : ప్రముఖ రైడ్–హెయిలింగ్ సంస్థ ఉబెర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులు, విస్తరణ అవకాశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. విశాఖపట్నంలోని తమ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను విస్తరించాలని ఉబెర్ యోచిస్తోందని తెలిపారు.

దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలకు అవసరమైన నైపుణ్యాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను ఒక బలమైన టాలెంట్ హబ్‌గా ఉబెర్ పరిగణించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, అమరావతిలో అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీస్ ఎకోసిస్టమ్‌పై ఉబెర్ ఆసక్తి కనబరిచినట్లు సీఎం వెల్లడించారు. ఈ సాంకేతికతను ఉపయోగించుకుని అధునాతన లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ అల్గారిథమ్‌లను అభివృద్ధి చేయాలని కంపెనీ భావిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. ఉబెర్ గ్లోబల్ లీడర్‌షిప్ బృందంతో జరిగిన విందు సమావేశంలో టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పట్టణ రవాణా భవిష్యత్తు వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తును తీర్చిదిద్దే గ్లోబల్ లీడర్లతో ఆలోచనలు పంచుకోవడం ఎంతో విలువైనదని లోకేష్ పేర్కొన్నారు. ఈ భేటీతో ఏపీలో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని నిపుణులు భావిస్తున్నారు.

## గనులు, ఎక్సైజ్ శాఖల లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి

ఆర్థిక సంవత్సరానికి రూ.1,04,345 కోట్లుగా ఉంటే... 2025–26 ఆర్థిక సంవత్సరానికి రూ. 1,10,643 కోట్లుగా నమోదైందని వెల్లడించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ నుంచి రూ.33,679 కోట్లు, గనుల శాఖ నుంచి రూ. 10,300 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రూ.11,047 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2025–26 ఆర్థిక సంవత్సరంలో స్టేట్ ఓన్ రెవెన్యూలో 6 శాతం వృద్ధి నమోదైందని సీఎం వివరించారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,27,506 కోట్ల మేర ఆదాయాన్ని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని వెల్లడించారు. గనులు, ఎక్సైజ్, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, రవాణా తదితర శాఖలు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయంలో ప్రతీ రూపాయి సద్వినియోగం అయ్యేలా ప్రభుత్వ శాఖలు చూడాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, రవాణా, ఎక్సైజ్, గనులు, స్టాంపులు రిజిస్ట్రేషన్, వాణిజ్య పన్నులు, అటవీ, పురపాలక శాఖల అధికారులు హాజరయ్యారు.

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం

ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో నేడు హాజరుపరిచారు. ఈ పేపర్ లీక్ ఘటనపై గత మంగళవారం కేసు నమోదు చేసిన తర్వాత సీబీఐ అధికారులు దూకుడు పెంచి వీరిని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నాసిక్(మహారాష్ట్ర)కు చెందిన శుభమ్ ఖైర్నార్, జైపూర్(రాజస్థాన్)కు చెందిన మంగీలాల్, దినేశ్ బివాల్, వికాస్ బివాల్, గురుగ్రామ్ (హరియాణా)కు చెందిన యశ్ యాదవ్‌లను అరెస్టు చేశారు. ఈ కేసులో భాగంగా సంబంధిత ఇతర వ్యక్తులపైనా దర్యాప్తు కొనసాగిస్తున్నారు సీబీఐ అధికారులు. ఈ ఘటనను మల్టీస్టేట్ నెట్‌వర్క్‌గా భావిస్తున్న సీబీఐ.. కేసును ఛేదించేందుకు దర్యాప్తు ముమ్మరం చేసింది. విద్యార్థులు, పాఠశాలలు, విద్యాసంస్థల యాజమాన్యాల నుంచి వచ్చే సమాచారం సేకరించడం, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా లింక్‌లను పరిశీలించడం తదితర మార్గాల ద్వారా లీక్ వ్యవస్థ పూర్వాపరాలను కనుగొనేందుకు యత్నిస్తున్నారు. అయితే.. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

## ఏపీ పీజీఈసెట్-2026 ఫలితాలు విడుదల

అమరావతి, మే 14 : ఉన్నత విద్యా ప్రవేశాలకు నిర్వహించే ఏపీ పీజీఈసెట్ –2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఈరోజు (గురువారం) మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా ఫలితాలను విడుదల చేశారు. ఏపీపీజీఈసెట్–2026లో 93.29 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 9,990 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. మొత్తం 9,320 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ర్యాంక్ కార్డులు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. AP PGECET Results Portal ద్వారా ర్యాంక్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. ఏపీ పీజీఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలియజేశారు.

## కేరళం సీఎం వీడీ సతీశన్‌కు రేవంత్‌రెడ్డి అభినందనలు

ఒక ప్రకటన విడుదల చేశారు. కేరళం ప్రజలకు దశాబ్దాలుగా సేవ చేస్తూ... విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు అని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధికి మద్దతుగా విస్తృతంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికార బాధ్యతలు అప్పగించారని వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, అక్షరాస్యతలో కేరళం దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. సతీశన్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం, పరస్పర సహకారం వంటి రంగాల్లో కేరళం ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. కేరళం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరైన ప్రధాని మోదీ..

సహాయ మంత్రి ఖలీఫా షహీన్ అల్ మరార్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆర్థిక సహకారం, వాణిజ్యం, అభివృద్ధి, ప్రపంచ, ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగిన కీలక అంశాలపై చర్చించనున్నారు. కాగా, ఈ ఏడాది జనవరి 1 నుంచి బ్రిక్స్ కూటమికి భారతదేశం అధ్యక్షత వహిస్తోంది. ఈ కూటమికి భారత్ అధ్యక్షత వహించడం ఇది నాలుగోసారి. అలాగే 2012, 2016, 2021 సంవత్సరాల్లో కూడా బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలకు భారత్ ఆతిథ్యమిచ్చింది.

## పర్యాటక రంగంలో భారత్-అమెరికా బంధం బలోపేతం

అమెరికా బంధం బలోపేతమవుతోందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌కు అమెరికా పర్యాటక పెట్టుబడులే లక్ష్యంగా సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌తో 'యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్' భేటీ ఈరోజు (గురువారం) జరిగింది. రాష్ట్ర పర్యాటక సంస్కరణలపై ప్రశంసలు – అమెరికా ఇన్వెస్టర్ల దృష్టికి ఏపీ పర్యాటక రంగం విధానాలను తీసుకెళ్తామని వెల్లడించారు. ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే ప్రక్రియలో ఇలాంటి భాగస్వామ్యాలు ఎంతో కీలకమని ప్రకటించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో విదేశీ పెట్టుబడులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. భారత్ – అమెరికా 75 ఏళ్ల మైత్రిపై మంత్రి దుర్గేశ్‌కి ప్రత్యేక పుస్తకం అందజేశారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ




# మంగంపేట కట్టపుట్టాలమ్మ సేవలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి

ఓబులవారిపల్లె ( ప్రజా సీమ ): రంగనాయకులపేట లక్ష్మీపతి ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామంలో వెలసియున్న కట్టపుట్టాలమ్మ తల్లిని దర్శించుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగాకటపుటాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకంలో పాల్గొన్నారు.సర్పంచులు ఆర్ వి రమణ కృష్ణారెడ్డి రమణారెడ్డి అనంతరాజుపేట మణి అనంతరాజుపేట షఫీ, కంబంపాటి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కట్టపుట్టాలమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి



ఓబులవారిపల్లి (ప్రజా సీమ ): తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట నందు రంగనాయకులపేట లక్ష్మీపతి ఆహ్వానం మేరకు మంగంపేట నందు కట్టపుట్టాలమ్మతల్లి అభిషేకంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గుంతకల్లు రైల్వే డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గుంటూరు హరిబాబు, మంగంపేట వైసీపీ గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడు అత్తా వెంకటేష్, గల్లా శ్రీనివాసులు,శీను వెంకటరమణ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.


# పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ లో అభివృద్ధికి చేయూతనివ్వండి

## - శ్రీరామ్ చినబాబుని కోరిన భారత స్కౌట్స్,గైడ్స్ ప్రతినిధులు



మదనపల్లె (ప్రజా సీమ) : తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యటక కేంద్రమైన హార్సిలీహిల్స్ లోని భారత స్కౌట్స్ మరియు గైడ్స్ సేవలు పర్యాటకులకు దగ్గరయ్యే విధంగా నూతన భవన నిర్మాణం మరియు అభివృద్ధికి సహాయం చేయాలని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుని తన నివాసంలో భారత స్కౌట్స్ మరియు గైడ్స్ ప్రతినిధులు మరియు సిబ్బంది కోరారు. భారత స్కౌట్స్,గైడ్స్ సేవా కార్యక్రమాలు అమోఘమన్నారు.యువతలో దేశభక్తిని నింపి వారి ఆత్మ విశ్వాసం కోసం పనిచేస్తున్న సంస్థ కోసం హార్సిలీహిల్స్ నందు తనవంతు సహాయ,సహకారాలు మరియు ప్రభుత్వ అండ ఉంటుందని శ్రీరామ్ చినబాబు హామీ ఇచ్చారు.

# శ్రీ శ్రీ శ్రీ కసుమూరు మస్తాన్ వల్లి బాబా దర్గాను దర్శించుకున్న టిడిపి నాయకులు



సిద్ధవటం( ప్రజా సీమ) : నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కసుమురు శ్రీ శ్రీ శ్రీ మస్తాన్ వల్లి దర్గాను దర్శించుకోవడం జరిగిందని కూటమి ప్రభుత్వంపై ఆ మస్తాన్ వల్లి సాహెబ్ ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరిగిందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శనివారపు మోహన్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, టిడిపి యువ నాయకుడు తూర్ర ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలలకి ఇబ్బందికలిగించేలా విద్యాశాఖ నిర్ణయం

## - హైకోర్టు ఆదేశాలను ధిక్కరించడం సబబు కాదు

## - ఎంఈఓకి పలువురు కరస్పాండెంట్ల వినతి



మదనపల్లె (ప్రజా సీమ) : ప్రైవేట్ పాఠశాలలో చదువుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులకు ఆయా పాఠశాలల కరస్పాండెంట్ల ప్రమేయం లేకుండా యుడైస్ నందు తొలగించడం,టీసిలు మంజూరు చేయాలనడం వంటి విద్యాశాఖ నిర్ణయాలు ప్రైవేటు పాఠశాలలకు తీవ్రం నష్టం కలిగిస్తాయని విద్యోదయ కరస్పాండంట్ శ్రీనివాసులు నాయుడు,న్యూ లిటిల్ ఫ్లవర్ రామకృష్ణ రెడ్డి,సాయి విద్యానికేతన్ శ్రీనివాసరావు,బ్రహ్మర్షి,కేశవ రెడ్డి,ఎస్వీఎల్ ప్రవీణ్,డైమండ్ చక్రపాణి,విజేత శ్రీనివాస శర్మలు పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ అధికారి ఎం.ప్రభాకర్ రెడ్డికి వారు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సుప్రీం కోర్టు ఏదైనా విద్యార్థి ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలకు మారాలంటే,బ్యాలెన్స్ ఉన్న ఫీజులో కనీసం 50 శాతం చెల్లించి టీసీలు తీసుకోవాలని మరియు మిగతా బ్యాలెన్స్ మొత్తాన్ని ఆరు విడతలలో చెల్లించాలని తీర్పు ఇచ్చిందన్నారు.అనంతరం ఆయా కరెస్పాండెంట్ల అనుమతితో విద్యార్థి చేరే ప్రభుత్వ/ప్రవేటు పాఠశాలల చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు.అయితే ప్రస్తుతం విద్యాశాఖ ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలంటే కరస్పాండెంట్ల అనుమతి అవసరం లేదంటూ ఆదేశాలు జారీ చేయడం అభ్యంతరకరమన్నారు.ఇటువంటి నిర్ణయాలు ప్రైవేట్ పాఠశాలల మనుగడకు ప్రమాదకరమన్నారు.ఈ నిర్ణయంపై మండల విద్యాశాఖ,జిల్లా విద్యాశాఖ అధికారులు పునరాలోచించాలని,తమ విజ్ఞప్తిని రాష్ట్ర విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ అంశాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఉన్నత విద్యాశాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రైవేటు పాఠశాలలకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులకు గోల్డెన్ జూబ్లీ స్కాలర్షిప్స్

## - వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి



కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులకు ఎల్.ఐ.సీ గోల్డెన్ జూబ్లీ స్కాలర్షిప్ పథకం కింద స్కాలర్షిప్‌లు లభించాయని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన మరియు ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత విద్యను కొనసాగించేందుకు భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్.ఐ.సి) ఈ గోల్డెన్ జూబ్లీ స్కాలర్షిప్‌ను అందిస్తోందని తెలిపారు.ఈ పథకం ద్వారా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నలుగురు విద్యార్థులకు ఒక్కొరికి రూ.30,000 /- మరియు రెండో సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థి రూ.42,000/- చొప్పున మొత్తం 1,62,000 /- (లక్షా అరవైరెండు వేల రూపాయలు) స్కాలర్షిప్ అందుకున్నారు.విద్యార్థుల ప్రతిభను మరియు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఈ స్కాలర్షిప్‌లు మంజూరు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా స్కాలర్షిప్స్ పొందిన విద్యార్థులను మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ యెన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ళ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,సీనియర్ మేనేజర్ - స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ అథాహర్ సమీనా ఖాన్,రాగ దీప్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం ఏపీ అధ్యక్షులుగా ఆవుల మల్లికార్జున

## - ఎరుకల జాతి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని స్పష్టం

## - శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం నూతన అధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన ఆవుల మల్లికార్జున నియమితులయ్యారు.గురువారం ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవ సంఘం అధ్యక్షులుగా ఆవుల మల్లికార్జునను నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్ప,రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆనంద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జయప్ప,ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆవుల మల్లికార్జున గతంలో ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం అధ్యక్షులుగా అద్భుతంగా పనిచేశారని కితాబునిచ్చారు.తమ కులస్తులకు అండగా నిలిచి,వారి సమస్యలను పరిష్కారం చేయడం జరిగిందన్నారు.మల్లికార్జున వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేస్తున్నట్లు గుర్తుచేశారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మదనపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,వైసిపి సీనియర్ నాయకులు మయూరి రఘునాథ్ రెడ్డి,వైసిపి రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి వి.ఎస్ రెడ్డిలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్టీ కులస్తులతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్టు తెలిపారు.అనంతరం ఆవుల మల్లికార్జున మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉండి తమ కులస్తులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో కూడా ఇదే అధ్యక్ష పదవిలో కొనసాగానని,అప్పుడు ఏవిధంగా అయితే పనిచేశానో ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో పనిచేసి ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.తనకు రెండో పర్యాయం ఈ అవకాశం కల్పించిన తమ కులపెద్దలకు ఆవుల మల్లికార్జున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



# జొన్నవాడ కామాక్షి అమ్మవారిని దర్శించుకున్న టిడిపి నాయకులు

సిద్ధవటం( ప్రజా సీమ) : నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్ష తాయి దేవస్థానం శ్రీ జొన్నవాడ కామాక్షమ్మ వారిని గురువారం ఉదయం అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని వారన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో జరగబోవు మహానాడు విజయవంతంగా జరగాలని అమ్మవారికి అభిషేకాలు అర్చనలు చేయించారు అనంతరం ఆలయ మర్యాదలతో వారికి శాలవాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివరపు మోహన్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, తుర్ర ప్రతాప్ నాయుడు, సీనియర్ జర్నలిస్ట్, నగేష్ నాయుడు, పాల్గొన్నారు

# సాగునీటి ఇబ్బందులు తొలగించాలి

## - మంత్రి సవితకు విన్నపం



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: నెలవరం తాండ సమీపంలో ఉన్న పంప్ సెట్టుని మాలవంకకు మార్పుచేసి రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించాలని టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. గురువారం విజయవాడలో జిల్లా ఇంచార్జీ మంత్రి సవిత ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేంపల్లె మండలంలోని ముచ్చుకోన చెరువులో నీళ్లు పుష్కలంగా ఉండేలా పనులు చేపట్టాలన్నారు. దీంతో రైతులు, ప్రజలకు సాగునీరు, తాగునీరుపై సమస్య ఉండదన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో సిసి రోడ్ల సమస్య కూడా ఉన్నాయని, వీటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. స్థానిక పంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోనీ ప్రధాన రహదారి పనులపై మంత్రి సవిత ఆరాతీసారు. ఆయా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్, రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గోవులు గోశాలలకు తరలించాలి

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: పట్టణంలోనీ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న గోవులను గోశాలలకు తరలించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు వేసే చెత్తాచెదారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు తిని మృత్యువాత పడుతున్నాయని ఈ విషయంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గోహత్య మహా పాతకం, గోవుల అక్రమ రవాణా, గోవధ పశు సంరక్షణ చట్టం ప్రకారం గోవులను వదించడం అక్రమంగా తరలించడం వంటి పనులు చేయకూడదని ఆదేశాలు ఉన్నాయన్నారు. వీటిపై అధికారులు అమలు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హిందువుల మనోభావాలను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పలత, చంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





మదనపల్లె (ప్రజా సీమ) : జిల్లాలో విద్యాభివృద్ధి,విద్యా ప్రమాణాల మెరుగుదల,విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపు లక్ష్యంగా పనిచేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లోపాఠశాల విద్య,ఇంటర్మీడియట్ విద్య,సమగ్ర శిక్షా,స్కిల్ డెవలప్మెంట్ మరియు అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరానికిగాను బడి పిలుస్తోంది కార్యక్రమానికి సంబంధించి ప్రస్తుతం విద్యార్థుల నమోదు పరంగా జిల్లా ఆరో స్థానంలో ఉందని,రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన స్థానాల్లో నిలవడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు.రాయచోటి,పీలేరు, మదనపల్లి,వాయల్పాడు,గాలివీడు,పుంగనూరు తదితర ఆరు మండలాల్లో నమోదు ప్రక్రియ చాలా తక్కువగా ఉందని సంబంధిత మండలాల అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.జిల్లాలోని 89 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కువగా ఉన్న నేపథ్యంలో ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ఉపాధ్యాయుల హాజరు,విద్యార్థుల హాజరు ఇంకా మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పదో తరగతి ఫలితాల విశ్లేషణలో సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించి,వారికి ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించి అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వచ్చే విద్యాసంవత్సరం మొదటి నుంచే సైన్స్ మరియు తెలుగు సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.జిఎఫ్ఎల్ఎన్ (గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రాథమిక చదువు,లెక్కల సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.మార్చిలో నిర్వహించిన ఎండ్‌లైన్ పరీక్షల్లో 898 పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయని,వచ్చే ఏడాదికి కనీసం 75 శాతం పాఠశాలలు ఈ స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.మన బడి – మన భవిష్యత్తు పనులను ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు నిర్వహించాలని సూచించారు.ఇంటర్మీడియట్ ఫలితాల శాతం పెంచేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా ఇప్పటి వరకు శిక్షణ పొంది ఉద్యోగాలు పొందిన వారి పూర్తి వివరాల నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఐఈఓ రవి,డిఈవో సుబ్రహ్మణ్యం,సమగ్ర శిక్ష ఏపీసీ శ్రీమతి అనురాధ,స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మంత్రం మహానాడుకు వర్తించదా!

## - తులసిరెడ్డి సూటి ప్రశ్న



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ప్రధాని మోడీ వల్లిస్తున్న పొదుపు మంత్రం టిడిపి మహానాడుకు వర్తించదా? అని కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. నెల్లూరులో టిడిపి మహానాడు నిర్వహిస్తోందని, ఆ మహానాడు అత్యంత వైభవంగా, ప్రతిష్టాత్మకంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించాలని టిడిపి నేతలు నిర్ణయించారని, ఇది దుబారా కాదా? అని ప్రశ్నించారు. ఓ వైపు పెట్రోల్, డీజల్ వినియోగం తగ్గించాలని ప్రధాని మోడీ పొదుపు మంత్రం వల్లిస్తుంటే మరో వైపు చంద్రబాబు, టిడిపి నేతలు మహానాడు కోసం పెట్రోల్, డీజల్ వినియోగాన్ని విచ్చలవిడిగా పెంచడం భావ్యమా అని అన్నారు. దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే 2026-27 ఖరీఫ్ సీజన్ కి 14 పంటలకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కొనుగోలు కేంద్రాలు తెరిచి రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు కొనాలన్నారు.

# చైతన్య సేవా సంస్థ విద్యార్థులకు యూనిఫాం కోట్స్ వితరణ

## - హయాన్ష్ కృష్ణ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన నిర్వహకులు








మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని దేవత నగర్ నాలుగో నెంబర్ రోడ్డు నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో మదనపల్లికి చెందిన ఆకుల నాగరాజు కుమారుడు ఆకుల హయాన్ష్ కృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకొని గురువారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని 90 మంది చిన్నారులకు స్కూల్ యూనిఫామ్ కోట్స్ మరియు జ్యూస్ బాటిల్స్ అందజేసి వారి మధ్య కేక్ కట్ చేసి వారి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ ఆకుల హయాన్ష్ కృష్ణ తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ విధాత లాంటి దాతలు రాబోవు విద్యా సంవత్సరానికి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు అన్నదానంతోపాటు విద్యాదానంకు సహకరిస్తున్నటువంటి విధాత లాంటి దాతలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామన్నారు.దాతల సహకారంతో సంస్థలోని చిన్నారులకు మరియు వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హయాన్ష్ కృష్ణ కుటుంబ సభ్యులు,సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది జనార్ధన రెడ్డి,ప్రసన్న,భారతి,భార్గవి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సాగునీటి ప్రాజెక్టుల పురోగతి

## - ప్రాజెక్టుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు వీడాలి
## - నేతిగుట్లపల్లి ప్రాజెక్టును సందర్శించిన సింగం రామకృష్ణారెడ్డి
## - భూములిచ్చిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్



మదనపల్లె (ప్రజా సీమ) : పుంగనూరు నియోజకవర్గం,ఈడిగపల్లి సమీపంలోని నేతిగుట్లపల్లి ప్రాజెక్టును రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి సందర్శించారు.కిసాన్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ నీలం రమేష్,ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ సూచనల మేరకు గురువారం ప్రాజెక్టును సందర్శించిన సింగం రామకృష్ణారెడ్డి అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతిగుట్లపల్లి వద్ద ఎంతో ఉన్నత ఆశయంతో ప్రాజెక్టును నిర్మించడం జరిగిందన్నారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే సంవత్సరానికి రెండు పంటలు పండే అవకాశం ఉందని చెప్పారు.అయితే గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రైతుల వద్ద తీసుకున్న భూములకు పరిహారం చెల్లించకుండా వారిని అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల భూములకు పరిహారం ఇస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఒకపక్క భూములు కోల్పోవడం,పరిహారం రాకపోవడం,మరోపక్క ప్రాజెక్టు పూర్తి కాకపోవడం వల్ల రైతులు అన్నివిధాలా నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టుకు తీసుకున్న భూముల రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని కోరారు.కరువుకు నిలయంగా మారిన పుంగనూరు నియోజకవర్గంలో ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందని తెలియజేశారు.ముఖ్యంగా ఏడాదికి రెండు పంటలు పండించుకొని,రైతులు అన్ని విధాలుగా లాభం పొందుతారని చెప్పారు.నేతిగుట్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసేలా రైతులకు పరిహారం అందేలా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ప్రతి రైతుకు మేలు జరిగిందని,ఇప్పటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్నివిధాలుగా రైతులను నష్టం చేస్తున్నట్లు సింగం రామకృష్ణారెడ్డి విమర్శలు చేశారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రతి రైతుకు మేలు జరుగుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ఆయన కోరారు.అనంతరం పుంగనూరు నియోజకవర్గంలో రైతులు పండించిన పంటలను సింగం రామకృష్ణారెడ్డి పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు.

# ఆయకట్టుదారులకు నష్ట పరిహారం చెల్లించాలి

## బి బీజేపీ నాయకుడు చంద్ర ఓబుల్ రెడ్డి



బ్రహ్మంగారి మఠం (ప్రజాసీమ): మండలంలోని సోమిరెడ్డి పల్లి రాయల కాలం నాటి రాచెరువు ఆయకట్టు రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైదుకూరు పట్టణంలోని శాసనసభ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో చంద్ర ఓబుల్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ను కలసి రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మంసాగర్ ప్రాజెక్ట్ అంతర్భాగంలో భాగమైన లోయర్ గాడ్జ్ కట్ట నిర్మాణం కారణంగా సోమిరెడ్డి పల్లె రాచెరువు ఆయకట్టుకు రావాల్సిన నీరు రాకపోవడం కారణంగా ఆయకట్టు రైతులు సాగునీటి కోసం అష్ట కష్టాలు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆనాటి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లగా తెలుగు గంగ అధికారులు రెండు విడతలుగా పంట నష్టపరిహారం అందజేశారని, ఆ తర్వాత ఎలాంటి పంట నష్ట పరిహారం చెల్లించకపోవడంతో 230 ఎకరాల రైతులు పంట నష్ట పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి రైతులను ఆదుకోవడంతోపాటు పంట పొలాలకు సాగునీరు అదే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత -కలెక్టర్ డికె బాలాజీ

(ప్రజా సీమ)మచిలీపట్నం మే 14 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాయు కాలుష్యం నివారణకు విరివిగా మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాలు లో యోగా తరగతుల్లో పాల్గొన్న అనంతరం అక్కడి చిల్డ్రన్ పార్క్ లో తన తండ్రి కృష్ణయ్య శెట్టి మేనల్లుడు లోహిత్ తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు వలన స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని, కాలుష్యం తగ్గుతుందని, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. మొక్కలు పెంచడం వలన పచ్చదనం పెరిగి, పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. కాబట్టి సమాజం లో ప్రతి ఒక్కరూ మొక్కలు విరివిగా నాటడంతోపాటు వాటిని సంరక్షించే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు . కలెక్టర్ తండ్రి కృష్ణయ్య శెట్టి మాట్లాడుతూ చిల్డ్రన్ పార్క్ లో మొక్కలు పెంచడం వలన పార్క్ కి వచ్చే చిన్నారులకు స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని, చిన్నారులకు మంచి ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ట్రస్టీ యారా జగన్ మోహన్, యోగా గురువులు గురునాధబాబు , చింతయ్య , వడ్డి శ్రీనివాస్, తోట జ్యోతి ప్రసాద్, పట్నాల సత్యనారాయణ, అశోక్ మాస్టారు, జ్యూవెలరీ పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకెం జితేంద్ర, మామిడిబత్తుల కిషోర్,. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా సహకార ఆడిటింగ్ అధికారి పి.రాము, యోగ సభ్యులు ఆర్ డి ప్రసాద్, ఫొటో జర్నలిస్టు కోకా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రథమ లక్ష్యం

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







రాజంపేట(ప్రజా సీమ) :రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు రాజంపేట పట్టణం,జానీ బాషాపురం 12వ వార్డు నందు పర్యటిస్తూ''ఇంటింటికి తెలుగుదేశం వీధి బాట''కార్యక్రమాన్నికీ మున్సిపల్ కమిషనర్, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు చేపట్టారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వార్డులో పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వార్డులోని స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం డ్రైనేజ్ , వీధి దీపాలు , త్రాగునీరు , రోడ్లు, పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

**సచివాలయ సిబ్బందితో చమర్తి బేటి**

అనంతరు స్థానిక పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు మున్సిపల్ 28,29,01 వార్డుల సచివాలయ సిబ్బంది అభివృద్ధి సంక్షేమ పథకాలపై చమర్తి జగన్ మోహన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి చమర్తి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్లక్ష్యం వహించొద్దని, ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు చేరాలని,హౌసింగ్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ గుల్జార్ భాష,రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి సుధాకర్/ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఇడిమడకల కుమార్, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, కౌన్సిలర్ మీసాల వెంకటసుబ్బయ్య, గుగ్గిళ్ళ చంద్రమౌళి,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు, పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి ఎస్కె కరీం,ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ , వార్డు అధ్యక్షులు షేక్ పీరు సాహెబ్ , అంజిబాబు ఆచారి , సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మే 20న ఛలో ఏపీఎండిసి సంతకాల సేకరణలో పాల్గొందాం

## - మంగంపేట బైరెటీస్ ను కాపాడుకుందాం - రైల్వే కోడూరును రక్షించుకుందాం
## - బల్క్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలి - మరో 20 ఏళ్లు ఏపీఎండిసి పనిచేయాలి





రైల్వే కోడూరు (ప్రజా సీమ): తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో గురువారం, ఏపీఎండిసి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో,హా చలో ఏపీ ఎమ్ డి సి కరపత్రాలు విడుదల చేసినహా సందర్భంగా, కన్వీనర్, కందారపు మురళి మాట్లాడుతూ,మంగంపేట బైరెటీస్ కు కోడూరు నియోజకవర్గ ప్రజలకు అవినాభావ సంబంధం ఉంది. ఇది భావోద్వేగంతో కూడింది. ఇక్కడి రాయి, రప్ప...చెట్టు, చేమతో విడదీయరాని బంధం ఇక్కడ జీవించిన వారిది. వేలాదిమంది ప్రజలకు తామున్న చోటే తెల్ల బంగారం నిల్వలు ఉన్నాయని తెలియదు. భవిష్యత్తులో ఈ రాయి రాష్ట్ర రాజకీయాలను, రాయలసీమను శాసిస్తుందని ఊహించలేదు. తమ ఊరి అభివృద్ధికై..ఈ మట్టితో తమకున్న బంధాన్ని వదిలి.. పరిశ్రమ అభివృద్ధికి ప్రజలు 'నేలను' ఇచ్చారు. నాటి ఆ త్యాగం వృధా అవుతుంటే చూస్తూ ఊరుకోవాలా? ఏడాదికి ?1000 కోట్లకు పైగా టర్నోవర్, వేలాది కుటుంబాలు పరిశ్రమను ఆధారం చేసుకుని సాగిస్తున్న జీవనం బుగ్గి పాలు అయిపోతే మౌనం వహించాలా?మన కళ్ళెదురుగా కనిపిస్తున్న 60 లక్షల టన్నుల నిల్వలను ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పౌడర్ బదులు రాయినే విదేశాలకు ఎగుమతి చేసేస్తుంటే నిమ్మక నీరెత్తినట్టు సమాజం ఊరుకోవాలా? మరో 20 ఏళ్ల పాటు నడవాల్సిన పరిశ్రమ రానున్న రెండేళ్లకే ఖాళీ అయిపోతే ఉసూరుమంటూ..బతికేందుకు ఇక్కడ ప్రజలు వలసలు పోవాలా? ఈ తప్పుడు విధానాన్ని ఆపండి! ప్రజల జీవితాలతో, ఉద్యోగుల ఉపాధితో, నిరుద్యోగుల ఆశలతో, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడవద్దు.. అక్రమ ఎగుమతులు ఆపండి! అన్న నేరానికి ఇక్కడి కార్మిక నాయకులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ.. పోలీసు వేధింపులకు గురి కావాలా? ఇది ఏ ఒక్కడి వ్యక్తిగత సమస్యా కాదు! ఓ కుటుంబానికి సంబంధించింది అంతకన్నా కాదు!! రైల్వే కోడూరు నియోజకవర్గానికి..ఇక్కడి ప్రజానీకానికి అన్నం పెట్టే అన్నపూర్ణ మన-ఖ్రావీణజ పై జరుగుతున్న దాడిని ఎదుర్కోవటం. ఈ పని చేయకపోతే భవిష్యత్ తరాలుమనల్ని,నిలదీయవా?ఈపరిస్థితులన్నింటిపై కూలంకషంగా మన నియోజకవర్గంలోని పెద్దలతో చర్చలు జరిగాయి. పరిశ్రమ పరిరక్షణకు పోరాట కమిటీని ఏర్పరచుకున్నాము. ఇది ఏ రాజకీయ పార్టీకో, సంఘానికో అనుబంధమైంది కాదు.. పోరాడే శక్తులన్నింటిని ఒక తాటిపైకి తెచ్చి పరిశ్రమ మనుగడను కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నం. ఈ ప్రయత్నంలో రాజకీయాలకు అతీతంగా భాగస్వాములు కావాలి. నియోజవర్గంలోని ప్రజలందరూ.. ఈ పోరాట కమిటీ పిలుపుకు స్పందించి సహకారం అందించాలని కోరుతున్నాము. మన పోరాటానికి జిల్లా వ్యాపిత మద్దతు లభించింది. రాష్ట్రమంతా చర్చనీయాంశం అయింది. పరిశ్రమ పరిరక్షణకు సంతకాల సేకరణ ఉద్యమంలా సాగుతున్నది. ఈ మహోద్యమానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ఉద్యోగులు, కార్మికులు, మేధావులు ముఖ్యంగా యువత, విద్యార్థులు కదిలి ముందుకు రావాలి. సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరుతున్నాము.మన ఏపీఎండిసి – మన భవిష్యత్తు నినాదంతో సమీకృతం అవుదాం. మే 20వ తేదీన వేలాదిమంది సంతకాలతో ఏపీఎండిసి ఉన్నతాధికారికి సంతకాల ప్రతులు అందజేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపమని కోరుదాము.

**సంతకాల సేకరణలో పాల్గొనండి...**

మే 20న ఛలో ఏపీఎండీసీ కార్యక్రమానికి వేలాదిగా హాజరుకండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఏపీఎండిసీహా బెరైటీస్హా అసోసియేషన్, అధ్యక్షులు. మాచినేని,విశ్వేశ్వర నాయుడు, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, కస్తూరి రాజయ్య, కౌలూరి రమణారెడ్డి, తల్లెం విష్ణువర్ధన్ రెడ్డి, సిఐటియు, జిల్లా ప్రధాన కార్యదర్శి, టి.సుబ్రమణ్యం, సిఐటియు, రాష్ట్ర కౌన్సిల్, నాయకులు సిహెచ్ చంద్రశేఖర్. ఆర్ వెంకటేష్, దేవ కుమార్ రెడ్డి,హా పి జాన్ ప్రసాద్,టి. కుమార్, కనుపర్తి కిరణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వీర్ల గోపి స్వాతి ల వివాహ మహోత్సవం






గుడివాడ, మే 14: కీర్తిశేషులు వీర్ల వెంకటేశ్వర రావు, శ్రీమతి పద్మావతి దంపతుల కుమారుడు చి.గోపి వివాహం కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం,కానూరు గ్రామ వాస్తవ్యులు గోరిపర్తి దుర్గారావు శ్రీమతి నాగలక్ష్మి దంపతుల కుమార్తె చి.స్వాతి ల వివాహం 2026 మే 8 న రాత్రి 7-19 ని.లకు విజయవాడ ఇంద్రకీలాద్రిలో కొలువైన శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం లో బంధుమిత్రుల మధ్య వైభవపేతంగా జరిగింది. అనంతరం మే 10 ఆదివారం గుడివాడలోని ఏఎన్ఆర్ కాలేజీ లో రిసెప్షన్ జరగగా అక్కినేని నాగేశ్వరావు కళాశాల పాలకవర్గ సెక్రెటరీ కరస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పరావు, ట్రెజరర్ పర్వతనేని కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ పి. జి. ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్. పద్మజ, నర్ర మహేష్, కాజా శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఆరిగా రామారావు అలాగే కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతి బోస్, ఆంధ్రా కోకో అసోసియేషన్ అధ్యక్షులు మడక ప్రసాద్, వివిధ రంగాల స్థానిక ప్రముఖులు మత్తి శ్రీకాంత్, జోగ బాలకృష్ణ యాదవ్, కొలుసు సతీష్ కుమార్ యాదవ్, జొన్నలగడ్డ రమేష్ బాబు యాదవ్,పల్లపోతు రంగారావు యాదవ్, బొమ్మనుబోయిన బాలాజీ యాదవ్, మెరుగుమాల ఫణి యాదవ్,వల్లం గంగరాజు యాదవ్, కోలుసు నాగరాజా యాదవ్,జోగ సూర్యప్రకాష్ రావు, లోయ శివాజీ యాదవ్, ఆర్ వి ఎల్ నరసింహారావు, జాజుల శ్రీనివాస రావు యాదవ్, నాలి రవిబాబు యాదవ్, మసి ముక్కురాంబాబు యాదవ్, గోరిపర్తి హరి నారాయణ యాదవ్, గోరిపర్తి దుర్గారావు నాగలక్ష్మి లు, మచిలీపట్నం పుట్టి బ్రహ్మం యాదవ్, గుమ్మడి జాన్ మాన్యుల్ శైలజ , మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయ సిబ్బంది మత్తే నాగరాజు, పోతల రవీంద్ర, శివమణి, చేబ్రోలు సుధీర్, చేబ్రోలు ప్రకాష్ తదితరులు, కుటుంబ సభ్యులు వీర్ల వెంకటేశ్వరరావు, నల్లిబోయిన రవికుమార్, వీర్ల బ్రహ్మం, వీర్ల నాగరాజు, వీర్ల శ్రీరామ్ యాదవ్, వీర్ల వెంకటేశ్వరావు, వీర్ల వేణుగోపాల్, వీర్ల వాసుదేవరావు యాదవ్, వీర్ల శ్రీనివాసరావు, వీర్ల సత్యం, వీర్ల పిచ్చయ్య, వీర్ల చంటి, వీర్ల దేవరయ్య, వీర్ల అగ్గి రామయ్య, వీర్ల కృష్ణ, ఆశీర్వదింపజేశారు.

# మహానాడు ఏర్పాట్లు పరిశీలించిన సిద్ధవటం టిడిపి నాయకులు












సిద్ధవటం;(ప్రజా సీమ) : నెల్లూరు జిల్లాలో మే 27, 28, 29వ తేదీ జరగబోవు మహానాడు కార్యక్రమానికి తెలుగు దేశ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడు ను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివరపు మోహన్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాలే శ్రీనివాసులు నాయుడు,టిడిపి యువ నాయకులు తుర్రా ప్రతాప్ నాయుడు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం ఉదయం నెల్లూరు జిల్లాలో జరుగుతున్న మహానాడు ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని, ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని వారన్నారు మహానాడు అంటేనే తెలుగుదేశం కుటుంబ సభ్యులకు పండగలా భావిస్తారని, మహానాడు అంటే తెలుగుదేశం నాయకులు దేశవ్యాప్తంగా ఉన్న నాయకులు పాల్గొని నాయకుల కలయికలు జరుగుతాయని, ఇటువంటి పండుగలో ప్రతి టిడిపి కార్యకర్త పాల్గొని జయప్రదం చేస్తూనే, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేలా ముందడుగు వేయాలని, మన పార్టీ పండుగను మనం వేడుకల నిర్వహిస్తూ ప్రతి గ్రామస్థాయి నుండి మహానాడుకు ప్రతి కార్యకర్త కదలి రావాలని వారు పిలుపునిచ్చారు.

# మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం

- దోపిడీలు దౌర్జన్యాలు మనకు చేతకావ్,,
- ప్రజలకు మంచి చేసేందుకే శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తాం,,,
- రాచక పాలనకు తిరిగి అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరు పని చేయాలి,,,
- ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని అందిస్తాం,,
- రాజంపేట టిడిపి ఇన్ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు









రాజంపేట(ప్రజా సీమ) మన ప్రభుత్వం మంచి చేసే ప్రభుత్వమని, ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి అందిస్తున్నామని, అరాచక పాలన కు మరోసారి అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరు మంచి చేసేలా వ్యవహరించాలని, ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగేలా చర్యలు తీసుకుంటామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం ఆయన రాజంపేట రూరల్ పరిధిలోని మందిరం, వరదయ్య గారి పల్లి గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అమలు చేస్తూ అందరినీ తమ ఆడపడుచులుగా భావిస్తూ, ఉదారంగా ఆదుకుంటున్నారనీ పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు.నిరుపేదలను సైతం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ లక్ష ఎకరాలకు పైగా నిరుపేదల భూములను సైతం ఆక్రమించుకున్నారని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఎన్నికల హామీలతో పాటు,ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరించారు.రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా గ్రామస్థాయిలో నాయకులు,కార్యకర్తల ఐకమత్యంతో కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి దోహదపడతామని జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. అంతకముందు ఆయా గ్రామ పార్టీ సమావేశాల నందు వరదయ్యగారి పల్లె స్మశానానికి ప్రహరీ గోడ నిర్మాణం, త్రాగునీటికి బోర్లు,వివిధ రకాల సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,మార్కెట్ వైస్ చైర్మన్ కర్నాటకం చెంగల్ రాయుడు,సింగల్ విండోల్ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వరరావు నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,మాజీ మండల అధ్యక్షులు బాపన నాయుడు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మల్లికార్జున నాయుడు,ఎంపీటీసీ నాగార్జున,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్లు నాయుడు, సొసైటీ డైరెక్టర్ పరుశు రాం నాయుడు,మండల కో– క్లస్టర్ ఇంచార్జ్,వరదయ్యగారి పల్లె గ్రామ అధ్యక్షులు కామినేనిసతీష్ నాయుడు,వరదయ్యగారి పల్లె మాజీ సర్పంచ్ శ్రీహరి నాయుడు,వరదయ్య గారి పల్లె బూత్ కన్వీనర్ కే సి నాయుడు,సీనియర్ నాయకులు మలిశెట్టి సుబ్బరాయుడు,దాసరి కళాధర్,మందరంగ్రామ అధ్యక్షులు శంకర్ రాజు,బూత్ కన్వీనర్ రాం ప్రసాద్ ముదిరాజ్,సీనియర్ నాయకులు చంద్రారెడ్డి,గ్రామ నాయకులు రమేష్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ సంపతి కృష్ణ, చిన్నయ్య,డీలర్ వెంకటయ్య,మారోతు సుబ్బ నరసయ్య, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వారికి సీటు- వీరికి పోటు

- వలస వచ్చిన వారికి అందలం,,
- పార్టీలో ఉన్న వారికి అవమానాలా
- పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కార్యకర్తలకు లేదా
- తీవ్ర అసంతృప్తితో పెనగలూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు
- పార్టీ గెలుపు కోసం కష్టపడిన మాకు కనీసం గుర్తింపు లేదా
- వైయస్సార్ సిపి నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యత?
- ఎందుకు ఇంత చులకన భావం



పెనగలూరు (ప్రజా సీమ) : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజవర్గం పెనగలూరు మండ లానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తల తీవ్ర అసంతృప్తి రోజు రోజుకు తారాస్థాయికి చేరుతుంది. ఎంతలా అంటే సొంత పార్టీ నాయ కులు నిరాహార దీక్ష కి కూర్చునే అంతలా అసంతృప్తి చెలరేగుతుంది. దీనికి ప్రధాన కారణం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పార్టీ కష్ట కాలంలో పనిచేసిన పార్టీ సీనియర్ నాయకులు, మరియు కార్యకర్తలని ఎవరిని గెలిచిన తర్వాత పట్టించుకోకపోవడం అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంచార్జ్ మరియు వారి కుటుంబ సభ్యులు ఎప్పుడు మండలానికి వచ్చిన ఆ పంచాయతీ అధ్యక్షులను గాని, క్లస్టర్ ఇన్చార్జిని గాని, యూనిట్ ఇన్చార్జి గాని, మండల స్థాయి నాయకులకు గాని ఎలాంటి సమా చారం ఇవ్వకుండా వైయస్ఆర్సీపీ నుంచి కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తూ, వారిని తన వెనుక తీసుకుని వస్తూ వారికే అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికే పనులు చేయాలని మండల లెవెల్ అధికారులను ఆదేశించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. రోజు సోషల్ మీడియా వేదికగా అనేకమంది కార్యకర్తలు తన ఆవేదన వ్యక్తపరుస్తున్నప్పటికీ నియోజకవర్గ ఇన్చార్జ్ నేనే రాజు నేనే మంత్రి అనే విధంగా ప్రవర్తిస్తున్నారనీ , పార్టీ కష్ట కాలంలో పనిచేసిన కార్యకర్తలను గాలికి వదిలేయడం ఎంతవరకు సమంజసమని, పార్టీలో చాలా కాలం పని చేస్తూ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన సీనియర్లను పార్టీ అధిష్టానం ఎంతగానో గౌరవిస్తున్న, నియోజకవర్గంలో మాత్రం అలా జరగకపోవడం బాధాకరమని, వారి స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీ గెలిచిన తర్వాత వైయస్సార్సీపి నుంచి టిడిపిలో చేరిన వారిని మరియు పార్టీలో చేరని వారికి సైతం అధిక ప్రాధాన్యం ఇస్తూ పార్టీలో కష్ట కాలంలో పనిచేసిన కార్యకర్తలను నాయకులను గాలికి వదిలేయడం, వారి సొంత పంచాయతీలోకి వెళ్తూ కూడా వారికి కనీస సమాచారం లేకపోవడం బాధాకరమని, చాలా మంది కార్యకర్తలు మరియు నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ గెలిచినప్పుడు నుంచి మమ్మల్ని ఎక్కడున్నారో అని పట్టించుకున్న వారు ఎవరు లేరని తమ ఆవేదన వ్యక్తపరచుకుంటున్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళిన ప్రభుత్వ అధికారులు కార్యకర్తలకు పని చేయడం లేదని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. పార్టీలో కష్టపడిన వారికి పార్టీ గెలిచిన తర్వాత కనీసం గుర్తింపు కానీ గౌరవం గాని ఇవ్వకుండా ఇలా చేయడం నియోజకవర్గ ఇన్చార్జ్ పార్టీని బలపరుస్తున్నట్టా లేక పార్టీని నిర్వీర్యం చేస్తున్నట్ల అని, ఒకవేళ ఇంచార్జ్ పార్టీని బలోపేతం చేయాలని ఉద్దేశం ఉన్నవారైతే పార్టీ కార్యకర్తలను సీనియర్ నాయకులను కలుపుకొని పోయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి కానీ ఇలా పార్టీ సీనియర్ నాయకులను కార్యకర్తలను పక్కన పెట్టడం ఏమిటి అని, పార్టీ అధిష్టానం దీనిని గుర్తించి ఇలా జరగకుండా ఒక మీటింగ్ ఏర్పరిచి ఇలా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలహీన పడే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మే 20న ఛలో ఏపీఎండిసి సంతకాల సేకరణలో పాల్గొందాం!

## - మంగంపేట బైరెటీస్ ను కాపాడుకుందాం - రైల్వే కోడూరును రక్షించుకుందాం... - బల్క్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలి



రైల్వే కోడూరులో ( ప్రజాసీమ) ఏపీఎండిసి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో, చలో ఏపీ ఎమ్ డి సి కరపత్రాలు విడుదల చేసిన సందర్భంగా, కన్వీనర్, కందారపు మురళి మాట్లాడుతూ, మంగం పేట బైరెటీస్ కు కోడూరు నియోజకవర్గ ప్రజలకు అవినాభావ సంబంధం ఉంది. ఇది భావోద్వేగంతో కూడింది. ఇక్కడి రాయి, రప్ప...చెట్టు, చేమతో విడదీయరాని బంధం ఇక్కడ జీవించిన వారిది. వేలాదిమంది ప్రజలకు తామున్న చోటే తెల్ల బంగారం నిల్వలు ఉన్నాయని తెలియదు. భవిష్యత్తులో ఈ రాయి రాష్ట్ర రాజకీయాలను, రాయలసీమను శాసిస్తుందని ఊహించలేదు. తమ ఊరి అభివృద్ధికై..ఈ మట్టితో తమకున్న బంధాన్ని వదిలి.. పరిశ్రమ అభివృద్ధికి ప్రజలు 'నేలను' ఇచ్చారు. నాటి ఆ త్యాగం వృధా అవుతుంటే చూస్తూ ఊరుకోవాలా? ఏడాదికి ?1000 కోట్లకు పైగా టర్నోవర్, వేలాది కుటుంబాలు పరిశ్రమను ఆధారం చేసుకుని సాగిస్తున్న జీవనం బుగ్గి పాలు అయిపోతే మౌనం వహించాలా?మన కళ్ళెదురుగా కనిపిస్తున్న 60 లక్షల టన్నుల నిల్వలను ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పౌడర్ బదులు రాయినే విదేశాలకు ఎగుమతి చేసేస్తుంటే నిమ్మక నీరెత్తిన ట్టు సమాజం ఊరుకోవాలా? మరో 20 ఏళ్ల పాటు నడవాల్సిన పరిశ్రమ రానున్న రెండేళ్లకే ఖాళీ అయిపోతే ఉసూరుమంటూ.. బతికేం దుకు ఇక్కడ ప్రజలు వలసలు పోవాలా? ఈ తప్పుడు విధానాన్ని ఆపండి! ప్రజల జీవితాలతో, ఉద్యోగుల ఉపాధితో, నిరుద్యోగుల ఆశలతో, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడ వద్దు.. అక్రమ ఎగుమతులు ఆపండి! అన్న నేరానికి ఇక్కడి కార్మిక నాయకులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ.. పోలీసు వేధింపులకు గురి కావాలా? ఇది ఏ ఒక్కడి వ్యక్తిగత సమస్యా కాదు! ఓ కుటుంబానికి సంబంధించింది అంతకన్నా కాదు!! రైల్వే కోడూరు నియోజకవర్గానికి..ఇక్కడి ప్రజానీకానికి అన్నం పెట్టే అన్నపూర్ణ మన ఖ్రావీణజ పై జరుగుతున్న దాడిని ఎదుర్కోవటం. ఈ పని చేయకపోతే భవిష్యత్ తరాలుమనల్ని,నిలదీయవా?ఈపరిస్థితులన్నింటిపై కూలంకషంగా మన నియోజకవర్గంలోని పెద్దలతో చర్చలు జరిగాయి. పరిశ్రమ పరిరక్షణకు పోరాట కమిటీని ఏర్పరచుకున్నాము. ఇది ఏ రాజకీయ పార్టీకో, సంఘానికో అనుబంధమైంది కాదు.. పోరాడే శక్తులన్నింటిని ఒక తాటిపైకి తెచ్చి పరిశ్రమ మనుగడను కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నం. ఈ ప్రయత్నంలో రాజకీయాలకు అతీతంగా భాగస్వాములు కావాలి. నియోజవర్గంలోని ప్రజలందరూ.. ఈ పోరాట కమిటీ పిలుపుకు స్పందించి సహకారం అందించాలని కోరుతున్నాము. మన పోరాటానికి జిల్లా వ్యాపిత మద్దతు లభించింది. రాష్ట్రమంతా చర్చనీయాంశం అయింది. పరిశ్రమ పరిరక్షణకు సంతకాల సేకరణ ఉద్యమంలా సాగుతున్నది. ఈ మహోద్యమానికి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ఉద్యోగులు, కార్మికులు, మేధావులు ముఖ్యంగా యువత, విద్యార్థులు కదిలి ముందుకు రావాలి. సంతకాల సేకరణలో పాల్గొనాలని కోరుతున్నాము.మన ఏపీఎండిసి – మన భవిష్యత్తు నినాదంతో సమీకృతం అవుదాం. మే 20వ తేదీన వేలాదిమంది సంతకాలతో ఏపీఎండిసి ఉన్నతాధికారికి సంతకాల ప్రతులు అందజేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపమని కోరుదాము.

**సంతకాల సేకరణలో పాల్గొనండి...**

మే 20న ఛలో ఏపీఎండీసీ కార్యక్రమానికి వేలాదిగా హాజరుకండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఏపీఎండిసీహా బైరైటీస్హా అసోసియేషన్, అధ్యక్షులు. మాచినేని,విశ్వేశ్వర నాయుడు, గజ్జల శ్రీనివాసులు రెడ్డి, కస్తూరి రాజయ్య, కౌలూరి రమణారెడ్డి, తల్లెం విష్ణువర్ధన్ రెడ్డి, సిఐటియు, జిల్లా ప్రధాన కార్యదర్శి, టి.సుబ్రమణ్యం, సిఐటియు, రాష్ట్ర కౌన్సిల్, నాయకులు సిహెచ్ చంద్రశేఖర్. ఆర్ వెంకటేష్, దేవ కుమార్ రెడ్డి,హా పి జాన్ ప్రసాద్,టి. కుమార్, కనుపర్తి కిరణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- అధికారులకు డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశం**





మదనపల్లె (ప్రజా సీమ) : రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 21 నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ రవితో కలిసి పోలీస్,వైద్య,విద్యుత్,ఆరోగ్య,రవాణా మరియు పోస్టల్ వంటి వివిధ శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై కీలక సూచనలు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 41 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడతాయనీ,ఈ నెల 21 నుండి పరీక్షలు ప్రారంభమవుతాయనీ తెలిపారు.ఉదయం సెషన్ 9 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం సెషన్ 2 నుండి 5 గంటల వరకు జరుగుతాయన్నారు.మొదటి సంవత్సర పరీక్షలకు 9274 మంది,ద్వితీయ సంవత్సర పరీక్షలకు 5558 మంది వోకేషనల్ 1125 మంది మొత్తం 15957 మంది హాజరవుతారని చెప్పారు.మొత్తం 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లో అనుమతించబడదని,అలాగే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వస్తువులు,పరీక్ష కేంద్రంలో అనుమతించారని తెలిపారు.పరీక్ష కేంద్రాలలో అవసరమైన లైట్లు,ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి ఒక్క పరీక్షా కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష కేంద్రాల్లో ఏదైనా సమస్య వస్తే వెంటనే తెలియజేయుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9866112750కు తెలియజేయవచ్చునని తెలిపారు.పరీక్షా కేంద్రాలవద్ద 163 సెక్షన్ విధించాలని,పరీక్షలు నిర్వహించే పరిసర ప్రాంతాలలో జిరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు.విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు,మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులను కల్పించాలని,పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఆర్టిసి బస్సులను నడపాలని చెప్పారు.పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని,పారిశుధ్యం,త్రాగునీటి వసతులు,పారిశుద్ధ్య పనులను పంచాయితీశాఖ,మున్సిపాల్టీలు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.కేంద్రాలవద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు.పరీక్షా సమయంలో దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఓ ఆర్ ఎస్ పాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు తెలిపారు.ప్రతీ కేంద్రంవద్దా సిట్టింగ్ స్క్వాడ్ తోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన విద్య,పోలీస్, రవాణా, విద్యుత్తు, వైద్య, పోస్టల్,మున్సిపాలిటీ,పంచాయతీ రాజ్,లేబర్,పోస్టల్ తదితర శాఖలు పరీక్షలు అత్యంత పారదర్శకంగా క్రమశిక్షణతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని డిఆర్ఓ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి,డీఈవో సుబ్రహ్మణ్యం,సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ,మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల,మున్సిపల్ శాఖ డివైఈఈపి శ్రావణి, సర్వ శిక్ష అభియాన్ అధికారిని డిపిఎమ్ఓ రమేష్ బాబు,ఆర్టీసీ డిఎం ఎం.వి.ఆర్.రెడ్డి,ఇన్స్పెక్టర్ రామాంజనేయులు,పోస్టల్ అధికారిణి సునంద,విద్యుత్ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఉపాధి కలిగించే సంస్థల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి సహకరిస్తాం -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-నందిని గ్రాండ్ బాంకెట్ హాల్ రూమ్స్ కాంప్లెక్స్ ప్రారంభం**





(ప్రజా సీమ) గుడివాడ, మే 13: గుడివాడలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఉపాధి కలిగించే సంస్థలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికి తన సంపూర్ణ సహకారం అందిస్తారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. యువతలో నైపుణ్యం పెంపొందించేలా టిసిఎస్ ఆధ్వర్యంలో గుడివాడలో త్వరలో ట్రైనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.గుడివాడ పట్టణం బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన నందిని గ్రాండ్ బాంకెట్ హాల్ ఌ రూమ్స్ కాంప్లెక్స్‌ను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నందిని గ్రాండ్ భవనాన్ని ఆయన పరిశీలించారు. నందిని గ్రాండ్‌లో అందుబాటులో ఉన్న వసతులు, భవన ప్రత్యేకతను నిర్వాహకులు కొండపల్లి సత్యనారాయణ రెడ్డి నందిని దంపతులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి నేతలకు వివరించారు. మినీ కళ్యాణ మండపం, ఆధునిక వసతి గదులు, భోజన హోటల్ సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "ప్రజల అవసరాల దృష్ట్యా బైపాస్ రోడ్డులో నందిని గ్రాండ్ పేరుతో ఆహ్లాదకర వాతావరణంలో మినీ కళ్యాణ మండపం, వసతి గదులు, భోజన హోటల్ వసతులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఇలాంటి నిర్మాణాలు గుడివాడ అభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పనకు దోహదపడతాయన్నారు. స్థానిక యువతకు వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు టీసీఎస్ సంస్థ ముందుకు వచ్చింది. త్వరలోనే గుడివాడలో ట్రైనింగ్ క్యాంపు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే రాము వెల్లడించారు.నందిని గ్రాండ్ నిర్వాహకులు కేవలం కమర్షియల్‌గానే కాకుండా, నాణ్యత, నమ్మకంతో ప్రజలకు సేవలందించాలనీ,ఉపాధి కల్పించడంతో పాటు సంపాదించిన దాంట్లో కొంత సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని కోరుతున్నాననీ ఎమ్మెల్యే రాము అన్నారు . సత్యనారాయణ రెడ్డి లాంటి సేవా దృక్పథం ఉన్న వ్యక్తులు గుడివాడకు ఆస్తి" అని పేర్కొన్నారు.ఏపీఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ నందిని గ్రాండ్ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సత్యనారాయణ రెడ్డి మరియు ఆయన సోదరుడు జనసేన నాయకులు కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డిని గుడివాడ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో నందిని గ్రాండ్ డైరెక్టర్ కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,డా " గొర్జి సత్యనారాయణ, గుడివాడ నందివాడ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, దానేటి సన్యాసిరావు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని కలిసిన నూతన ఎన్జీవో ఉమెన్ వింగ్ కమిటీ సభ్యులు



జగ్గయ్యపేట: మే 14(ప్రజా సీమ):జగ్గయ్యపేట నియోజ కవర్గం లో కొత్తగా ఏర్పడిన ఎన్జీవో ఉమెన్ వింగ్ కమిటీ సభ్యులు ఈరోజు జగ్గయ్యపేటలోని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందించారు. ఎన్జీవోలకు మరియు మహిళలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేలా కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మహిళల అభ్యున్నతి, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అదేవిధంగా ఏపీ ఎన్జీవో బిల్డింగ్‌కు మరమ్మత్తులు మరియు మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని కోరారు. బిల్డింగ్‌లో తలుపులు, కిటికీలు, బోరు మరియు ఇతర మౌలిక వసతుల లోపం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటి అభివృద్ధికి సుమారు రూ.15 లక్షలు అవసరమవుతాయని వివరించారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఉమెన్ వింగ్ కన్వీనర్‌గా ఎన్నికైన బి. ఉషారాణి ని, కమిటీ కార్యదర్శి సభ్యురాలిగా ఎన్నికైన కాకాని శ్రీదేవి ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్జీవోస్ అధ్యక్షులు ఆరేపల్లి కుమార్, బొమ్మినేని వెంకట్రావు,రాటకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మ గౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయం

**- ట్రాన్స్ జెండర్స్ కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం**

**- బహిరంగ ప్రదేశాలు, ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండర్స్ కి ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటుకు చర్యలు**

**- సెర్ప్ , మెప్మా సహకారంతో ట్రాన్స్ జెండర్స్ కి స్వయం ఉపాధి కల్పిస్తున్నాం**

**- ట్రాన్స్ జెండర్స్ రక్షణ కోసం సిఐడి కేంద్ర కార్యాలయంలో స్వాభి మాన్ పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్ లైన్ (1091) ఏర్పాటు చేసాం**

**- ట్రాన్స్ జెండర్లకి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నాం**

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**




అమరావతి,(ప్రజా సీమ) : ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, విభిన్న ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమం, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి అధ్యక్షతన ట్రాన్స్ జెండర్ వెల్ఫేర్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రాన్స్ జెండర్స్ సమస్యల పరిష్కారం, సంక్షేమం, నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ............ట్రాన్స్‌జెండర్స్ సమాజంలో ఆత్మ గౌరవంతో జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయం. ట్రాన్స్ జెండర్స్ కి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ట్రాన్స్జెండర్స్ కి రూ.4 వేలు పింఛను అందిస్తున్నాం. ట్రాన్స్ జెండర్స్ కి ఆసుపత్రుల్లో ప్రత్యేక ఓపి సదుపాయం కల్పిస్తాం. బహిరంగ ప్రదేశాలు, ఆసుపత్రుల్లో ట్రాన్స్ జెండర్స్ కి ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేస్తాం. సెర్ప్ , మెప్మా సహకారంతో ట్రాన్స్ జెండర్స్ కి స్వయం ఉపాధి కల్పిస్తున్నాం. విశాఖలో ఈ ఆటోలు అందించాం. మరికొంత మందిని జీవీఎంసీలో శానిటేషన్ సిబ్బంది గా నియమించాం. తిరుపతిలో గరీమా గృహం ఏర్పాటు చేసి నిరాశ్రయులైన వారికి ఆసరా కల్పిస్తున్నాం. ట్రాన్స్ జెండర్స్ కి ఇప్పటికే 676 మందికి గృహాలు కేటాయించాం. ట్రాన్స్ జెండర్స్ రక్షణ కోసం సిఐడి కేంద్ర కార్యాలయంలో స్వాభి మాన్ పేరుతో ప్రత్యేక ప్రొటెక్షన్ సెల్, హెల్ప్ లైన్ (1091) ఏర్పాటు చేసాం. ట్రాన్స్ జెండర్లకి గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు జారీ చేస్తున్నాం. మనమిత్ర వాట్సప్ యాప్, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా ట్రాన్స్ జెండర్స్ ప్రభుత్వ సేవలు వినియోగించుకోవాలి. ట్రాన్స్ జెండర్ల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.


# పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారుల గృహాల మీద సోలార్ ఇన్‌స్టాలేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు,(ప్రజా సీమ) మే 14 : పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారుల గృహాల మీద సోలార్ ఇన్‌స్టాలేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం పిఎం కుసుమ్, పిఎం సూర్య ఘర్ పథకాల అమలుపై విద్యుత్ శాఖాధికారులతో, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పీఎం కుసుమ్ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.. పీఎం సూర్య ఘర్ పథకం కింద రిజిస్టర్ చేసుకున్న వారికి సోలార్ ఇన్‌స్టాల్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే వెండర్లను (ఎవఅసీతీం) బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సూచించారు.ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, విద్యుత్ శాఖ ఈఈలు, సోలార్ వెండర్లు తదితరులు పాల్గొన్నారు..

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక








# విడాకులపై కొత్త థియరీ!.. జునైద్ ఖాన్ కామెంట్స్ హాట్ టాపిక్!



సాధారణంగా విడాకులు అంటే గొడవలు, కోర్టులు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం చూస్తుంటాం. కానీ అమీర్ ఖాన్ కుటుంబం విషయంలో సీన్ రివర్స్. భార్యాభర్తలుగా విడిపోయినా, తల్లిదండ్రులుగా ఎలా కలిసి ఉండాలో వారు నిరూపించారు. తాజాగా జునైద్ ఖాన్ తన పేరెంట్స్ విడాకుల గురించి చెప్పిన విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విడాకులు అంటే బంధం ముగిసిపోవడం కాదు, అది కేవలం ఒక కొత్త రూపం తీసుకోవడమే అని జునైద్ మాటల తో మనకు అర్ధం అవుతుంది..

19 ఏళ్ల వరకు తెలియని రహస్యం: జునైద్ ఖాన్ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక షాకింగ్ విషయం చెప్పాడు. అతనికి 19 ఏళ్లు వచ్చేవరకు తన తల్లిదండ్రులు ఒక విషయంలో విభేదిస్తారని కూడా అతనికి తెలియదట. సాధారణంగా ఇంట్లో చిన్న గొడవ జరిగినా పిల్లలకు తెలిసిపోతుంది. కానీ అమీర్, రీనా దత్ తమ మధ్య ఉన్న విభేదాలను పిల్లల ముందు అస్సలు రానివ్వలేదు. ఇక 19 ఏళ్ల వయసులో వారు మొదటిసారి గొడవ పడటం చూసి జునైద్ ఆశ్చర్యపోయాడట. ఒకే మాట.. ఒకే బాట: భార్యాభర్తలుగా విడిపోయిన తర్వాత కూడా పిల్లల పెంచే విషయంలో వారు పాటించిన క్రమశిక్షణ అమోఘం. తల్లి ఒక మాట, తండ్రి ఒక మాట చెప్పి పిల్లలను కన్ఫ్యూజ్ చేయలేదు. ఇక జునైద్, ఇరా ఖాన్‌ల విషయంలో వారు ఎప్పుడూ 'యునైటెడ్ ఫ్రంట్'గానే నిలబడ్డారు. అందుకే విడాకులు వారి మానసిక స్థితిపై పెద్దగా ప్రభావం చూపలేదని జునైద్ చాలా మెచ్యూర్డ్‌గా చెప్పాడు. 100 మీటర్ల దూరంలోనే మరో ప్రపంచం: అమీర్ ఖాన్ కుటుంబం విడిపోయినా విడిపోనట్టే ఉంటుంది. వీరంతా కేవలం 100 మీటర్ల పరిధిలోనే నివసిస్తుండటం విశేషం. దీనివల్ల జునైద్‌కు తన తల్లి రీనా దత్ దగ్గర ఉన్నా, అటు తండ్రి అమీర్, ఆయన రెండో భార్య కిరణ్ రావు, అలాగే ప్రస్తుతం అమీర్ తో ఉన్న గౌరీ స్ప్రట్‌లతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. ఇక ఇక్కడ అందరూ ఒకే కుటుంబంలా కలిసి మెలిసి ఉండటం ఈ కాలంలో చాలా అరుదైన విషయం. అమ్మ కంటే ఫ్రెండ్ లాగే: కిరణ్ రావు గురించి మాట్లాడుతూ జునైద్ ఆమెను చాలా 'స్వీట్ అండ్ వార్మ్' పర్సన్ అని కొనియాడాడు. మొదట్లో ఆమెను 'కిరణ్ ఆంటీ' అని పిలిచేవాడట, కానీ ఆమె అభ్యర్థన మేరకు ఇప్పుడు పేరుతోనే పిలుస్తున్నట్లు చెప్పాడు. అలాగే అమీర్ ప్రస్తుత స్నేహితురాలు గౌరీ గురించి కూడా చాలా పాజిటివ్‌గా స్పందించాడు. పెద్దలందరూ మెచ్యూర్డ్‌గా ప్రవర్తించడం వల్లే మాకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని జునైద్ క్లారిటీ ఇచ్చాడు. "ఇద్దరు మంచి వ్యక్తులు కలిసున్నంత మాత్రాన మంచి జంటగా ఉండకపోవచ్చు" అని జునైద్ చెప్పిన మాట విడాకులపై ఉన్న పాత ఆలోచనలను మారుస్తోంది. ఇక కలిసి వుండి బాధపడటం కంటే, విడిపోయి ఎవరికి వారు ప్రశాంతంగా ఉంటూ పిల్లలకు ఆదర్శంగా నిలవడం గొప్ప విషయం. అమీర్ ఖాన్ ఫ్యామిలీ ఈ విషయంలో ఒక పర్ఫెక్ట్ 'మోడ్రన్ ఫ్యామిలీ' అనిపించుకుంటోంది.

## స్టార్ హీరోల నుంచి నేర్చుకున్న పాఠాలను చెప్పిన భాగ్యశ్రీ!

మరాఠీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉంది. మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ యంగ్ హీరోయిన్‌కు తొలి సినిమా ఆశించిన విజయాన్ని అందించకపోయినా, ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్, డ్యాన్స్‌లకు మంచి స్పందన లభించింది. ఆ సినిమా తర్వాత వరుసగా పలు క్రేజీ ప్రాజెక్ట్‌లలో అవకాశాలు దక్కించుకున్న భాగ్యశ్రీ, యంగ్ హీరోలతో పాటు స్టార్ నటుల సరసన నటిస్తూ టాలీవుడ్‌లో తన స్థానం బలపరచుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న సినిమాలు కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. మిస్టర్ బచ్చన్ తర్వాత భాగ్యశ్రీ విజయ్‌ దేవర కొండతో కింగ్‌డమ్, రామ్ పోతినేనితో ఆంధ్ర కింగ్ తాలూకా, అలాగే దుల్కర్ సల్మాన్‌తో చేసిన కాంత సినిమాలు ఆమెకు నటిగా మంచి గుర్తింపుని తీసుకొచ్చినా, కమర్షియల్‌గా మాత్రం పెద్ద విజయాలు అందించలేకపోయాయి. అయితే ఈ ప్రయాణంలో తనతో కలిసి పనిచేసిన హీరోల నుంచి ఎంతో నేర్చుకున్నానని తాజాగా భాగ్యశ్రీ చెప్పుకొచ్చింది. రవితేజ నుంచి సహనం, సెట్స్‌లో ఆయన చూపించే ఎనర్జీని నేర్చుకున్నానని ఆమె వెల్లడించింది. అలాగే విజయ్ దేవరకొండ సినిమాపై చూపించే ప్యాషన్, ప్రతి సన్నివేశాన్ని మెరుగ్గా చేయాలనే తపన తనను బాగా ప్రభావితం చేసిందని తెలిపింది. ఇక రామ్ పోతినేని గురించి మాట్లాడుతూ, ఆయన కేవలం స్టార్ హీరో మాత్రమే కాకుండా అద్భుతమైన డ్యాన్సర్, కష్టపడే నటుడని ప్రశంసించింది. ప్రతి షాట్‌కు ఆయన పెట్టే డెడికేషన్ చూసి తాను చాలా విషయాలు గ్రహించానని చెప్పింది. మరోవైపు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ, ఇప్పటికే సీనియర్ నటుడైనా కొత్త నటుడిలా ప్రతి సన్నివేశాన్ని ఆసక్తిగా చూడటం తనకు ఆశ్చర్యం కలిగించిందని పేర్కొంది. తాను ఇప్పటివరకు అద్భుతమైన కోస్టార్లతో కలిసి నటించానని భాగ్యశ్రీ అభిప్రాయపడింది. ఇప్పుడు భాగ్యశ్రీ ఆశలన్నీ అఖిల్ అక్కినేనితో చేస్తున్న లెనిన్ సినిమాపైనే నిలిచాయి. ఈ సినిమా ఆమె కెరీర్‌కు కీలక మలుపు అవుతుందనే అభిప్రాయాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. ఇప్పటికే వరుస సినిమాలతో బిజీగా ఉన్న భాగ్యశ్రీకి సరైన కమర్షియల్ హిట్ మాత్రమే కావాల్సి ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. లెనిన్ విజయం సాధిస్తే ఆమె టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ రేసులో మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. నటిగా మంచి అవకాశాలు దక్కించుకుంటున్న భాగ్యశ్రీ, ఈసారి మాత్రం విజయాన్ని కూడా అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.



# కేన్స్‌లో అలియా భట్.. దేవ కన్యలా మెరిసిపోయిన బాలీవుడ్ క్వీన్!



కేన్స్ రెడ్ కార్పెట్ అంటేనే ప్రపంచవ్యాప్తంగా ఓ క్రేజ్. అలాంటి వేదికపై మన అలియా భట్ అడుగుపెడితే ఆ కళే వేరు. 2026 కేన్స్ ఫెస్టివల్‌లో అలియా ఎంచుకున్న డ్రెస్ అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది. 'ఏ ఉమెన్స్ లైఫ్' ప్రీమియర్ కోసం ఆమె ధరించిన 'ఐస్ బ్లూ' గౌన్ చూస్తుంటే, నిజంగానే ఏదైనా ఫెయిరీ టేల్ కథలో నుంచి ఒక యువరాణి నేరుగా దిగి వచ్చిందా అన్నట్లుగా ఉంది. డానియల్ ఫ్రాంకెల్ డిజైన్ చేసిన ఈ గౌన్‌లో అలియా అందం రెట్టింపైంది. ఆ విశేషాలు చూద్దాం.. ఆ డ్రెస్సులో అలియా మేజిక్: అలియా ధరించిన ఈ ఐస్ బ్లూ గౌన్ చాలా ప్రత్యేకంగా ఉంది. దీని బాడీ పార్ట్ చాలా ఫిటెడ్‌గా ఉండి, కింద వైపు లేయర్ల వారీగా ఉన్న టల్లే స్కర్ట్ అలియాకు ఒక రాయల్ లుక్‌ను ఇచ్చింది. ఇక సింపుల్‌గా చెప్పాలంటే, ఆధునిక కాలంలో దేవా లోకం నుండి వచ్చిన యువరాణిలా, ఆమె ఆ రెడ్ కార్పెట్‌పై నడుస్తుంటే కెమెరా కళ్లన్నీ ఆమెవైపే తిరిగాయి. సరికొత్త స్టైలింగ్: కేవలం డ్రెస్ మాత్రమే కాదు, ఆమె వేసుకున్న యాక్సెసరీస్ కూడా హైలెట్‌గా నిలిచాయి. మెడకు ధరించిన లేస్ చోకర్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేసింది. మేకప్ విషయానికి వస్తే.. చాలా సహజంగా, గ్లోయింగ్‌గా ఉండేలా ప్లాన్ చేశారు. ఇక జుట్టును స్టైలిష్‌గా పైకి ముడివేసి, కొన్ని వెంట్రుకలను ముఖం మీదకు వదిలేయడం ఆమెకు ఒక సాఫ్ట్ అండ్ క్లాసీ లుక్‌ను ఇచ్చింది. సినిమాల విషయానికి వస్తే: అలియా కేవలం ఫ్యాషన్‌లోనే కాదు, సినిమాల్లోనూ బిజీగా ఉంది. ప్రస్తుతం ఆమె సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 'లవ్ అండ్ వార్' సినిమాలో నటిస్తోంది. ఇందులో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కూడా నటిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఇది 2027 జనవరిలో విడుదల కానుంది. దీనితో పాటు 'ఆల్ఫా' అనే స్పై థ్రిల్లర్‌లో కూడా అలియా కనిపించబోతోంది. మొత్తానికి అలియా భట్ తన స్టైల్‌తో మరోసారి ఇండియా గర్వపడేలా చేసింది. ఇక కేన్స్‌లో ఆమె వేసుకున్న ఈ ఐస్ బ్లూ గౌన్ సోషల్ మీడియాలో ఇప్పుడు హాట్ టాపిక్. అందం, అభినయం రెండూ కలిస్తే అలియా అని ఆమె మరోసారి నిరూపించుకుంది.

# స్టార్ హీరోయిన్ రేంజ్ ఇలా కూడా రెట్టింపే!



ఏ నటికైనా స్టార్‌డమ్ అనేది వారు చేసే సినిమాల విజయంపై ఆధారపడి ఉంటుంది. కానీ చెన్నై బ్యూటీ త్రిష విషయంలో మాత్రం తాజా పరిణామాలు ఓ కొత్త కోణాన్ని ఆవిష్కరించాయి. గత కొంతకాలంగా త్రిష చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తోంది. ఆమె కెరీర్ ముగిసిపోయిందనుకున్న సమయంలో -పొన్నియిన్ సెల్వన్-, -లియో- వంటి చిత్రాలతో మళ్ళీ ఫామ్‌లోకి వచ్చింది. అయితే ఇప్పుడు ఆమె క్రేజ్ సినిమాలకు మించి రాజకీయ రంగు పులుముకోవడం విశేషం.ఇటీవల తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ దళపతి విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈ చారిత్రాత్మక వేడుకకు త్రిష హాజరుకావడం చర్చనీయాంశమైంది. కేవలం ఒక అతిథిగా మాత్రమే కాకుండా విజయ్ కుటుంబ సభ్యులతో ఆమె ఎంతో సాన్నిహిత్యంగా మెలుగుతూ కనిపించడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా విజయ్ తల్లి శోభను త్రిష ఆత్మీయంగా హత్తుకున్న వీడియోలు వైరల్ కావడంతో ఆమె స్టార్‌డమ్ ఒక్కసారిగా రెట్టింపయ్యింది. విజయ్ , త్రిషల ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీకి కోట్లాది మంది అభిమానులు ఉన్నారు. -గిల్లి- నుంచి -లియో- వరకు ఇద్దరు తిరుగులేని జోడీ. బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డులను సృష్టించిన కాంబినేషన్ అది. ప్రస్తుతం విజయ్ రాజకీయాల్లో అఖండ విజయం సాధించి రాష్ట్ర పగ్గాలు చేపట్టడంతో? ఆయనకు అత్యంత ఆప్తురాలిగా త్రిషకు లభిస్తున్న గౌరవం ఆమె ఇమేజ్‌ను మరింత పెంచింది. నెటిజన్లు సైతం త్రిషను రియల్ లైఫ్ క్వీన్ అంటూ కొనియాడుతున్నారు. ఏ నటికీ లేని విధంగా ఒక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార వేడుకలో త్రిష సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవడం ఆమె డిమాండ్‌ను అమాంతం పెంచేసింది. సినిమా అవకాశాల విషయానికొస్తే? త్రిష ప్రస్తుతం సూర్య సరసన -కరుపు-, చిరంజీవి సరసన -విశ్వంభర- వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఈ చిత్రాలు విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో, విజయ్ రాజకీయ విజయంతో ఆమెకు వస్తోన్న పాపులారిటీ ఈ సినిమాల బిజినెస్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma